క్లుప్తంగా

రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, అభినయ్ రెడ్డి

తిరుపతి తుడా: తిరుపతి నగరంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపించామని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని వారి రుణం తీర్చుకునేందుకు వందలాది కోట్లతో పలు ప్రాజెక్టులు చేపట్టామన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి దశ మారుతుందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్ పాల్గొన్నారు.

నేడు ఆటో కార్మికులకు దుస్తుల పంపిణీ

తిరుపతి రూరల్: కార్మిక దినోత్సవం సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దుస్తులు పంపిణీ చేయనున్నారు. ఆటో డ్రైవర్లకు తోడుగా నిలవాలన్న మంచి ఆలోచనతో దుస్తులు పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని 2,500 మంది ఆటో కార్మికులకు మూడు జతల యూనిఫాంను చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేయనున్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ

పాకాల: మండలంలోని పాలినేనివారిపల్లికి చెందిన నూతన వధూవరులు రెమీజ్, రిజ్వానాకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని ఆదివారం వైఎస్సార్ సీపీ నేంద్రగుంట డివిజన్ అధ్యక్షుడు గుండ్లూరి సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ మునీర్, ఉమాపతి అందజేశారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని ఆదివారం ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాస్, ఎంఎస్ బాబు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

అమ్మవారి సేవలో ఎస్టీ కమిషన్ చైర్మన్

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు.

ఇంధనం పొదుపుతో పర్యావరణాన్ని రక్షిద్దాం



ఇంధన పొదుపుపై చేపట్టిన అవగాహన ర్యాలీ

తిరుపతి కల్చరల్: ఇంధనం పొదుపు చేస్తూ పర్యావరణాన్ని రక్షించుకుందామని హెచ్‌పీ పెట్రోలియం తిరుపతి ఏరియా మేనేజర్ పి.రెడ్డి ప్రసాద్ తెలిపారు. పీసీఆర్ఏ ఆధ్వర్యంలో ఆదివారం సాక్షం–2023లో భాగంగా ఇంధన పొదుపుపై అవగాహనపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మహతి కళాక్షేత్రం ఎదురుగానున్న కోంకో మిలీనియం ప్రైడ్ సంస్థ కార్యాలయం నుంచి మెడికల్ కళాశాల సర్కిల్ వరకు సాగింది. హెచ్‌పీ పెట్రోలియం చిత్తూరు ఏరియా మేనేజర్ ఉదయ్ కార్తికేయన్‌రెడ్డి, పెట్రోల్ అవుట్ లెట్ సిబ్బంది చెంగారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ జయంతి

పాకాల: స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం వాసవీ జయంతిని ఘనంగా నిర్వహించా రు. వేకువజామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 102 గోత్ర నామాల పూజ, అమ్మవారి హోమం, పూర్ణాహుతి చేశారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు.

సచివాలయాలు ప్రజాసేవాలయాలు

- మంగళంలో నూతన సచివాలయం ప్రారంభం
- చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళంలోని సప్తగిరినగర్ పంచాయతీలో నిర్మించిన సచివాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయిందన్నారు. గత ఏ ప్రభుత్వమూ ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన దాఖలాలు లేవని చెప్పారు. వైఎస్సార్ సీపీ సప్తగిరి నగర్, రణధీర్‌పురం పంచాయతీల ఇన్‌చార్జ్‌లు అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ పంచాయతీల్లో గత 25 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా రూ.7 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా తిరుపతి రూరల్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అతి చిన్న వయసులోనే ప్రజాసంక్షేమం, పంచాయతీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయనను గెలిపించుకునేందుకు తామంతా సైనికుల్లా పనిచేస్తామని చెప్పారు.

రూ.3లకే ఆర్వో వాటర్...

సప్తగిరినగర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. పంచాయతీలోని ప్రజలకు రూ.3లకే 20 లీటర్ల నీటిని అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, సర్పంచ్ నాగభూషణమ్మ, డివిజన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, పంచాయతీల అధ్యక్షులు గుండ్రాజు శివశంకర్‌రాజు, రాంబాబు వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహ్మద్‌ఖాసీమ్, వార్డు మెంబర్లు దీపశ్రీ, కవిత, మంజుల, వెంకటసుబ్బమ్మ, శాంత, మహేశ్వరరెడ్డి, మురగేష్, సుధ, పృథ్వీ పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపు
- బ్రాహ్మణులతో ఆత్మీయ సమ్మేళనం

తిరుపతి కల్చరల్: తిరుపతి గ్రామదేవతగా విరాజిల్లుతున్న తాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ప్రకటించిన నేపథ్యంలో వైభవంగా జరుపుకుందామని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం భీమాస్ రెసిడెన్సీ హోటల్‌లో బ్రాహ్మణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలకు అతీతంగా వారం రోజులు ఉత్సాహభరితంగా జరుపుకునే ఉత్సవం గంగమ్మ జాతర అని తెలిపారు. భక్తి చైతన్య ఉద్యమంలో, ఆలయాల్లో బ్రాహ్మణుల పాత్ర కీలకమని, గంగ జాతరతో పాటు ఆలయ మహా కుంభాభిషేకంలో భాగస్వాములు కావాలని కోరారు. అమ్మవారికి సారె సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ మన ఊరి గంగమ్మ జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో గంగమ్మకు సారె సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో తిరుపతి బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు భీమాస్ బాలాజీ, నాయకులు భీమాస్ అశోక్, వెంకట పెరుమాల్, కొత్తపల్లి విజయకుమార్, మనోహర్, చక్రవర్తి రాఘవన్, సీఆర్‌కే.శేషగిరిరావు పాల్గొన్నారు.

కుంభాభిషేకం పనుల పరిశీలన

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో సోమవారం నుంచి చేపట్టనున్న మహా కుంభాభిషేకం ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పరిశీలించారు. గర్భాలయంతో పాటు ఆలయ ఆవరణలో చేపడుతున్న హోమ గుండాల పనులపై ఆరా తీశారు. ఎక్కడా రాజీకి తావులేకుండా నాణ్యతతో కూడిన పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఆలయ ఈవో ఎం.మునిక్రిష్ణయ్య, వైఎస్ఆర్‌సీపీ నేతలు, పాలక మండలి సభ్యులు, పనుల నిర్వాహకులు పాల్గొన్నారు.

టికెట్, విచారణ కౌంటర్లు ప్రారంభం

తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టికెట్, విచారణ కౌంటర్లను డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు.

వైద్య పరీక్షలకు విశేష స్పందన



మంగళంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

పాకాల: దామలచెరువు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదివారం శిబిరంలోని వసతులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా మృతి చెందే పరిస్థితుల నుంచి బయట పడాలంటే ముందుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని గుర్తు చేశారు. దామలచెరువు ప్రజలు గత 4 రోజులుగా వైద్య పరీక్షల చేయించుకుంటున్నారని, మరో రెండు రోజులు క్యాంపును పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు జేసీ శ్రీనివాసులు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

రైతు మార్కెట్ భవనం ప్రారంభం

దామలచెరువులో ఏర్పాటు చేసిన సహచర ఉద్యానరైతు ఉత్పత్తిదారుల సంఘం రైతు మార్కెట్ భవనాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటైన ఈ భవనం కొత్త వ్యవస్థకు నాంది పలుకుతుందన్నారు. రైతుల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేసి మార్కెట్లో అమ్మ డం ద్వారా రైతుకే లాభం చేకూరిందని సహచర సంస్థ అధ్యక్షుడు మారసాని విజయబాబు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ ఎఫ్‌పీఓల జాతీయ కన్వీనర్ కుమారస్వామి, ఏపీ గో ఆధారిత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమకృష్ణమ రాజు, సహచర బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి నిరంతం కృషి చేస్తా

తిరుపతి మంగళం : మహిళా అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళం సప్తగిరినగర్ పంచాయతీలో మహిళా భవనం ఏర్పాటు చేయాలని మహిళలు కోరడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ నూతన సచివాలయం పక్కన ఉన్న యోగా మందిరాన్ని వినియోగించుకోవాలని, అందుకు అవసరమైన వసతులు కల్పించాలని ఆ పంచాయతీ అధ్యక్షులు అశోక్‌రెడ్డికి సూచించారు.

ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన బోధన

రామచంద్రాపురం: ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన బోధన లభిస్తుందని ఎంఈఓ వెంకటసుబ్బమ్మ తెలిపారు. కాలేపల్లి ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు అందజేశారు. హెచ్‌ఎం మనోహర్, నాగేశ్వ ర్‌నాయుడు, రిటైర్డ్ హెచ్‌ఎం రవణప్ప, ఎంపీటీసీ మంజుల పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి

- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- గడప గడపకూ మహా పాదయాత్రకు విశేష ఆదరణ



క్రికెట్ ఆడుతున్న పిల్లలతో ముచ్చటిస్తున్న మోహిత్‌రెడ్డి

భాకరాపేట: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టారని వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం భాకరాపేటలో రెండో రోజు గడప గడపకూ మహా పాదయాత్ర చేపట్టారు. ఆయనకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. మోహిత్‌రెడ్డి చిన్నారులతో క్రికెట్ ఆడారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకుడిని తిరిగి గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు.

మానవత్వం చాటుకున్న మోహిత్‌రెడ్డి

భాకరాపేట పంచాయతీలో వార్డు వలంటీర్ గీత ఒక్కసారిగా వెన్నునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమెను మోహిత్‌రెడ్డి తన వాహనంలో ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు పంపించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. రూ.10 వేలు అందజేశారు. అదేవిధంగా చిట్టేచెర్ల పంచాయతీ బోడిరెడ్డిగారిపల్లెకు చెందిన నాగపట్ల అంకిరెడ్డికి వీల్ చైర్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకిరి భూపాల్, ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ సునీత, డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, ఉమామహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ ఉమాభార్గవి, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు షాబాద్‌అలీఖాన్ పాల్గొన్నారు.

మేడేను పండుగలా జరుపుకుందాం



మాట్లాడుతున్న కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి కల్చరల్: కార్మికులంతా ఐక్యతతో మేడేను పండుగలా జరుపుకుందామని వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు కేతం జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పోరాటాలతో కార్మిక చట్టాలను సాధించుకున్నట్టు గుర్తు చేశారు. భారత ప్రభుత్వం కార్మికుల కోసం అనేక రకాల చట్టాలు తీసుకొచ్చినా ఆచరణలో పెట్టలేకపోయిందన్నారు. కేరళ తర్వాత ఆంధ్రరాష్ట్రంలో వైఎస్ఆర్ కార్మికుల చట్టాలను అమలు చేశారని తెలిపారు. 2004లో వైఎస్.రాజశేఖరరెడ్డి కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చారని వివరించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారని చెప్పారు. సమావేశంలో వైఎస్ఆర్‌టీయూసీ నగర అధ్యక్షుడు పుల్లూరు అమరనాథరెడ్డి, నాయకులు బాలాజీ, వెంకటేష్, ప్రసాద్, నారాయణ, రాము, సుధ పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం నాగయ్యగారిపల్లి వద్ద ఆదివారం కారు ఢీకొని ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలయ్యాయి. రంగంపేటకు చెందిన తేజశ్రీ, శశికళ స్కూటర్‌పై తిరుపతికి బయలుదేరారు. నాగయ్యగారిపల్లి వద్ద తిరుపతి నుంచి మదనపల్లికి వెళ్తున్న కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన యువతులను స్థానికులు అదే కారులోనే రుయాకు తరలించారు. చంద్రగిరి ఎస్ఐ వంశీకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి సంస్కార శిబిరం

తిరుపతి కల్చరల్: రామకృష్ణ మిషన్ ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 21వ తేదీ వరకు విద్యార్థుల కోసం సంస్కార శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానందజీ తెలిపారు. ఇందులో వేద మంత్రాలు, భగవద్గీత శ్లోకాలు, ధ్యానం, యోగా, డ్రాయింగ్, పద్య పఠనం, వ్యక్తిత్వ వికాస కథలు, కర్నాటక సంగీతం, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలను నేర్పిస్తామని వెల్లడించారు. 5 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఫీజు రూ.800 చెల్లించాలని సూచించారు.

సంగీత సామ్రాట్ ఘంటసాల

తిరుపతి కల్చరల్: తన మధుర కంఠస్వరంతో గానం చేసి ప్రజల గుండెల్లో నిలిచిన సంగీత సామ్రాట్ ఘంటసాల అని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో చేపట్టిన రెండు రోజుల అమృత గాన నీరాజనం కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఎమ్మెల్యే భూమన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సినిమా సంగీతంలో రారాజుగా వెలుగొందిన వ్యక్తి ఘంటసాల అని తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గర్భాలయం ముందు అన్నమయ్య తర్వాత పాట పాడిన ఏకైక వ్యక్తి ఘంటసాల అని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ, పారిశ్రామిక వేత్త పీసీ.రాయులు ఘంటసాల సంగీతం గురించి కొనియాడారు. గాయనీ గాయకులను సత్కరించారు. తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరిరావు, ప్రసాద్‌రావు, శాంతావాణి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నాట్యాచార్య జోశ్యుల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో కళాకారులు కోమలి, ద్రాసిత, ప్రణతి, కీర్తి, నక్షత్ర, వర్షిణి, పావని, అక్షర, హృతి, కీర్తి, సాహితి, సాహిత్య, ప్రణ్యాల ప్రదర్శనలు అబ్బురపరిచాయి.